Surya                                        Dt- 25/01/14



# సవాళ్లను అధిగమించాం

## టాంజానియా దేశ బృందానికి ఎన్‌విఎస్‌రెడ్డి వెల్లడి

హైదరాబాద్ మెట్రో రైలు పథకం అమలులో ఎన్నో సున్నితమైన అంశాలను పరిష్కరించుకుంటూ, ఎదురవుతోన్న సవాళ్ళను అధిగమిస్తూ ముందుకు పోతున్నామని హెచ్ఎంఆర్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్‌విఎస్ రెడ్డి చెప్పారు. శుక్రవారం టాంజానియా ప్రధానమంత్రి శాశ్వత కార్యదర్శి జుమ్మన్నే ఏ సగినీ నాయకత్వంలో వచ్చిన బృందం ఎన్‌విఎస్ రెడ్డి తన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వారికి మెట్రోరైలు పథకంపై పవర్ ప్రజెంటేషన్ చేసి పథకానికి సంబంధించిన బిడ్ విధానం, న్యాయసంబంధమైన నిర్ణయాలు తీసుకోవడం, ఇంజినీర్లను రప్పించుకోవడం, సాంకేతిక విషయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయడం, ఆర్థిక అంశాలను పరిగణలోకి తీసుకోవడం, పిపిపి విధానాన్ని ప్రవేశపెట్టడం వంటివి సమగ్రంగా వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెట్రో రైలు బహుళ ప్రయోజనాలను చేకూర్చే విధంగా తీర్చిదిద్దడం జరిగిందని చెప్పారు. రవాణా, రైలు ప్రయాణికులకు సౌకర్యంగా చేర్చే బస్సులు, పాదచారులు తేలికగా నడిచేందుకు తగిన ఏర్పాట్లు, స్టేషన్‌లకు వెళ్ళేందుకు వృద్ధులకు, మహిళలకు, పిల్లలకు తగిన వసతులను కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇదంతా గ్రహించిన టాంజానియా దేశపు బృందం సంతోషంతో ఎన్‌విఎస్ రెడ్డికి కృతజ్ఞతలను తెలిపింది.

–మేజర్‌న్యూస్, సిటీబ్యూరో